తండ్రి వెంటఉన్నందువల్ల ఆమెతో మాట్లాడలేక, గట్టిగా ఆమెవంక చూడలేక, నానాబాధా పడుతున్నాడు రామకృష్ణ. ఆసంగతి గ్రహించిన సారథి "మరీ అంతతొందర కూడదోయ్" అన్నాడు. రామకృష్ణ ఉలిక్కిపడి బావగారివంక చూశాడు.

ఇంతకూ ఆసుందరి ఎవరు?



'మీ అత్తగారిది అమృత హస్తమోయ్ సారథీ! ఏం చేసినా చవులూరించేలా ఉంటుంది'' అన్నాడు శాస్త్రిగారు.

సారథి నవ్వాడు.

అంతా—సారథి, మాలతి, రామకృష్ణ, శాస్త్రిగారు భోజనాలు చేస్తున్నారు. ఆరోజున శాస్త్రిగారికి అమిత ప్రియమయిన గోంగూర పులుసు చేశారేమో—పైగా భోజన ప్రియుడు కూడా ఆయన—లొట్టలు వేసుకుంటూ తింటున్నాడాయన.

సారథి యాదృచ్ఛికంగా బావమరిది వంక చూశాడు. రామకృష్ణ మొహంలో ఉత్సాహం లేదు. అల్లరికి మారు పేరని పేరు తెచ్చుకున్న అతగాడు బుద్ధావతారంలా కూచుని భోంచేస్తున్నాడు. నాన్నగారి ముందు వినయం ఏమో అని అనుమానించడానికి ఆస్కారం లేదు. నరదాన్ని తొక్కి పారేసే మదపు ఏనుగు కాదు శాస్త్రిగారు. పైగా ఆయనకి కొడుకంటే చాలా ఆపేక్ష కూడాను.

"ముఖ్యంగా ఈ గోంగూర పులుసు ఉంది చూశావా? ప్రాణం లేచొచ్చేలా ఉందనుకో అల్లుడూ! దీనితోటి ఎంత అన్నమయినా లాగించెయ్యొచ్చు" అంటున్నాడు శాస్త్రిగారు.

"పెద్దవారయ్యారు కదా?" అన్నాడు సారథి మామూలుగా. శాస్త్రిగారు అల్లుడి వంక అనుమానంగా చూశాడు. సారథి మాటల్లో అంతర్లీనంగా ఏదో 'ధ్వని' కనబడ్డదాయనకి.

"చాదస్తపు మాటల నేనా?"

నవ్వుతో పొలక మారింది మాలతికి. సారథి నవ్వు దాచుకుంటూ "అబ్బే! అదేం కాదండి" అన్నాడు బలవంతాన.

"కుర్రాళ్ళోయ్ మీరు! అంటారు మీరు"



# పిక్నిక్

# పిక్నిక్

అన్నాడు శాస్త్రిగారు గంభీరంగా.

భోజనాలు ముగిశాయి. చేతులు కడుక్కుని శాస్త్రిగారు కొడుకూ, అల్లుడితో హాల్లోకి వచ్చాడు. సారథి క్రీగంట బావమరిదిని గమనిస్తూనే ఉన్నాడు. అతని ముఖంలో అడపాదడపా ఏదో కదలిక కనబడినా అది కులాసాతనానికి కొండ గుర్తులా ఏమాత్రం లేదు. ఏమిటతని బాధ ?

"నే వెళ్లి పడుకుంటానోయ్" అన్నాడు శాస్త్రిగారు గుంభనగా. కొత్తగా పెళ్లిఅయిన అల్లుడూ కూతురూ మరి. వాళ్ల మధ్య తా నెందుకు ? అన్న ధోరణి వా డాయన.

"అలాగే" అన్నాడు సారథి తన గదిలోకి దారితీస్తూ.

మాలతి ఆకులకు సున్నం రాస్తూ కూర్చుని ఉంది కుర్చీలో. సారథి మంచం మీద కూర్చుని "ఏమిటోయ్ మీ అన్నయ్య దివాలా మొహం పెట్టాడు ?" అన్నాడు.

"ఏమో" అన్నది మాలతి తల తిప్పకుండా.

"హో యబ్బ ! అంతా గుట్టే కాబోలు."

"ఏం ? మీ రహస్యాలు ఎవరికేనా చెబుతారా ? .... అయినా నాకు తెలీదు" అన్నది మాలతి.

'అయితే ఏదో కథ ఉందన్నమాట ? .... ఏమిటది ?"

"పిల్చి మీరే అడగండి" అంటూ కట్టిన చిలక అందించింది మాలతి. నోటితో అందుకున్నా డతను.

"నువ్వు చాలా అందంగా ఉంటావ్ సుమా ?" అన్నాడు సారథి తొణక్కుండా భార్యవంక చూస్తూ.

"ములగచెట్టు ఎక్కించ నక్కర్లేదు. అడగదల్చుకుంటే వాడినే అడగండి. లేకపోతే మానెయ్యండి" అన్నది మాలతి తన చిలక నోట్లో వేసుకుని పొందాను బల్లమీద పెడుతూ.

"అది కాదోయ్..." నవ్వాపుకుంటూ ఏదో చెప్పబోయాడు సారథి. మాలతి చివాలున గుమ్మం దగ్గరకు వెళ్లి హాల్లో కూర్చున్న అన్నయ్యను కేక వేసింది. రామకృష్ణ వచ్చాడు.

"కూర్చోండి బావగారూ" అన్నాడు సారథి కుర్చీ చూపించి. రామకృష్ణ కూర్చున్నాడు.

"ఇందాకటినుంచీ మీ అన్నయ్యేదోలా ఉన్నాడెందుకు చెప్పమని పేపుకు తింటున్నా(రా" అన్నది మాలతి మంచం అటు చివర కూర్చుంటూ.

రామకృష్ణ మొహంలో రంగులు మారాయి. వయస్సులో మాలతి కన్నా పెద్దవా డయినా చిన్న పిల్లాడిలా ఉంటా డతను. అతని వాలకం చూసి జాలీ, నవ్వూ కలిగాయి సారథికి.

"ఏం బావగారూ ?" అన్నాడు సారథి సంగతేమిటో చెప్పమన్నట్టు.

స్వతహాగా చాలా రిజర్వుడుగా ఉండే మనిషి విజయసారథి. అయితే అతను పెనిమిస్తూ, కుళ్ళబోతూ కాదు అతని కలుపుగోలుతనానికి నరిహద్దు లున్నాయి. బావమరిది దాదాపు తన వయస్కుడు అయినా అతనంటే పెద్దరికంతో కూడిన ప్రేమ అతనికి. రామకృష్ణ అమాయకుడు. ఛళ్ళా ముక్కలు తిన్నవాడు కాదు తనకు మప్పే). స్వల్ప విషయాలను గురించి అతను గిలగిలలాడి పోతుంటాడు. ఇప్పటి విషయమూ అలాంటిదే అయివుంటుంది.

"ఆరుస్తారా ? తీరుస్తారా ?" అన్నాడు రామకృష్ణ బుంగమూతి మినహాగా.

"అసలు విషయం ఏమిటో చెబుతే ఏమయినా చెయ్యొచ్చు .... ఎవర్నన్నా ప్రేమించలేదు గదా ?" అన్నాడు సారథి ఓరకంట మాలతి వంక చూస్తూ.

మాలతి చ్రరువ "ఏం మా అన్నయ్య అందుకు తగడా ?" అన్నది.

"అని ఎవరన్నారోయ్ ? .... ఆ లలనామణి ఎవరో తెలిస్తే ఆ కాస్తా జరిపించెయ్యొచ్చు గదా అని మా తాపత్రయం" అన్నాడు సారథి చిరునవ్వుతో.

"అవును బావగారూ" అన్నాడు రామకృష్ణ.

"శేభ్ ! అయితే ఆలస్యం దేనికి ? శుభలేఖలు అచ్చు వేయించనా మరి ?" అన్నాడు సారథి హుషారుగా.

"హద దాటిన ఎల్లయ్యలంతా ఇలాగే మాట్లాడారు" అన్నాడు రామకృష్ణ రూక్షంగా.

"అంతకన్నా ఏమన వంటావయ్యా ....! కొంపదీసి ఏదన్నా టెక్నికల్ అబ్జెక్షనా ? కులం, గోత్రం లాంటివి తభావతు లొచ్చాయా ?"

మరొకళ్లెవరయినా అలా మాట్లాడి ఉంటే తప్పి పాతేసి ఉండేవాడు రామకృష్ణ. సారథి సొంత బావ. పైగా అతను చాలా తెలివిగలవాడనీ, చక్కని మనసు కలవాడనీ రామకృష్ణ నమ్మకం. అందుకేగా తన చెల్లెలు కోరి చేసుకుం దాతడిని ? .... ప్రస్తుత చిక్కు సమస్య అతని సహాయంతో పరిష్కారం కాగల అవకాశా లున్నాయి. పోట్లాడి లాభంలేదు. పడ్డవా డెప్పుడూ చెడ్డవాడు కాదు.

"అవన్నీ సరిగ్గానే ఉన్నాయి" అన్నా డతను చివరికి.

"మరి ఏమిటి సమస్య ? కట్నమా ?"

"కొంతవరకూ అది కూడా ననుకోండి .... వాళ్ల నాన్నగారు నాటకాల్లో వేషాలు వేస్తాడు. ఆ అమ్మాయికి తల్లి లేదు. 'అత్తగారు లేని సంబంధం ఏమిటోయ్ అప్పలసామీ' అన్నాడు నానోసారి" అన్నాడు రామకృష్ణ టూకీగా.

శాస్త్రిగారు నాటకాల్లోనూ, సినిమాల్లోనూ వేషాలు వేసేవాళ్లంటే అసహ్యించుకుంటాడు.

"అయితే మీ నాన్నగారు ఒప్పుకో రంటావా ?"

"నే అనడం కాదు. ఆయనే అంటాడు."

"అత్తయ్యగారు ?"

"ఆవిడదే వుంది ? అంతా ఆయనగా రిష్టం" అన్నాడు రామకృష్ణ. సారథి, మాలతి వంక చూశాడు. ఆ అమ్మాయి ముఖంలో ఏలాంటి భావమూ వ్యక్తం కావడంలేదు.

"వాకు తెలీ కడుగుతాను బావగారూ ! నా కేం కట్నం ఇచ్చారండీ మీరు ? .... పైగా గయ్యాళి గంప లాంటి ఈ కాళిని అంటగట్టారు" అన్నాడు.

"అనదలుచుకుంటే మేమూ అనగలం" అన్నది మాలతి ఉక్రోషంగా.

"అను చూద్దాం" అన్నాడు సారథి ఛాలెంజి చేస్తున్నట్టు.

"రహస్యంగా బొమ్మలు గీసుకుని, పాటలు రాసుకునీ, ఇళ్లకి పిలిచి ఇండైరక్టుగా చెప్పించి అవస్థ పడుతూంటే దయతల్చాడు మా నాన్న. అంతేగాని ...... "

"అంతేగాని .... ?"

"ఏం లేదులెండి" అన్న దామె విసురుగా

చెల్లెలూ, బావా ప్రణయ యుద్ధాలు చేసుకుంటుంటే చూసి గంతులేసే స్థితిలో లేని రామకృష్ణ "ఆపండయ్యా సొద !" అన్నాడు విసుగ్గా.

"అయితే మీ నాన్నగారితో చెప్పి ఈ పెళ్లికి ఒప్పించమంటారా ?" అన్నాడు సారథి.

"ఆ పని చెయ్యగలరా ?" అన్నాడు రామకృష్ణ. అతని ముఖంలో వెయ్యి ఆశాదీపాలు వెలిగాయి.

"శేషుగ్గా ! అయితే నీ ప్రేమగాథ వివరాలన్నీ నాతో చెప్పాలి. అబద్ధాలు చెప్పగూడదు."

అతని ఆపద్బాంధవుడి పోజు చూసి నవ్వు వస్తుండినా ఏమీ అనలేక వూరుకుంది మాలతి.

"వాళ్లది కాకినాడ. స్కూలు ఫైనలు పరీక్షకు వెళ్లింది. నా లాడ్జి పక్కనే వాళ్ల యిల్లు. సుందరశివరావుగారు కలుపుగోలు మనిషి కావటం మూలాన రాకపోక లేర్పడి ఆ అమ్మాయితో స్నేహం కలిసింది" అన్నాడు రామకృష్ణ.

"ఒకందుకు సంతోషమోయ్ రామకృష్ణా ! ఈ బియ్యే లలనామణుల జోలికి పోకుండా తప్పించుకున్నావు."

"మధ్యలో ఈ పిడకల వేట దేనికి ?" అన్నది మాలతి.

"రైటో బావమరిదీ ! .... ఒక్క ప్రశ్న. ఆ అమ్మాయికి నువ్వంటే ప్రేమేనా ? వాళ్ల నాన్న కీ భాగోతం తెలుసా ? ఆయన ఊహలేమిటి ? .... లాస్ట్ అఫ్ ఆల్. ఆ అమ్మాయి పేరేమిటి ?" అన్నాడు సారథి మాలతికేసి చూడకుండా.

అద్దెకు ఉన్న ఓకుటుంబరావుగృహయజమానితో ఇలా అన్నాడు: "ఏమండీ, ఈ ఇంటికప్పు చూశారా? వర్షం కురిస్తే ఇల్లంతా చెరువైపోతుంది. ఇలా ఎన్నాళ్ళండీ?"

"ఎన్నాళ్ళు కురుస్తుందో నేనేమి చెప్పగలను? నేనేమైనా జ్యోతిష్కుణ్ణా?" అన్నాడు ఆగృహయజమాని.

ఎగ్గోని అవనిజ (గుత్తి)

"నోరు విడిచి చెప్పేటంత వయస్సు ముదిరి పోలేదు. గనుక .... ఆ అమ్మాయి చేష్టల్ని బట్టి అర్థం చేసుకున్నాను. ఇహ .... "

"చేష్ట లనగా ?"

"ముక్కుస్యముక్కా విడమర్చి చెప్పేటంత తెలివి తేటలు లేవు నాకు. అర్థం అయింది చెప్పాను. నమ్మగలిగితే నమ్మండి" అన్నాడు మంటగా రామకృష్ణ.

"సరే ! మిగతా అన్నరు."

"ఆ అమ్మాయి పేరు రాధ. సుందరశివరావు గారికీ ఇవ్వాలనే వుంది గాని .... నా వెనకాతల ఉన్న 'లప్ప'ను చూసి బెదురుతున్నట్లు అనుమానం".

"అచ్ఛా ! .... కావలసిన కార్యం నాకు వది లెయ్ ! వెళ్లి నిద్రపో !" అన్నాడు సారధి.

అయోమయంగా లేచి బయటికి పోయాడు రామకృష్ణ. ఆ తరువాత మాలతి వేపు తిరిగి "ఇహ కానియ్యి ఇంటిదానా నీ దండకం" అన్నాడు సారధి.

"మీకు మరీ వేళాకోళంగా ఉంది" అన్నది మాలతి దూరంగా జరిగి.

"పిచ్చిపిల్లా ! .... అతను నీకు అన్న అవుతే నాకు బావమరిది కాడూ ! అతన్ని అవమానించే టంత అవివేకినా నేను ?" అన్నాడు సారధి సంప్రదింపుల్లోకి దిగుతూ.

మాలతి నవ్వేసింది.

సారధి ఆమె భుజంమీద చేయి వేసి "ఎంత అమాయకురాలివి మాలతీ ?" అన్నాడు అనురాగంతో. అతనికి ఆమె అంటే అంతులేని ఆపేక్ష.

ఆమె వంక చూశాడు. ఆమెకూ రామకృష్ణకూ చాలా విషయాల్లో పోలిక లున్నాయనిపించింది. ఇద్దరు సన్నగా, పొడుగ్గా ఉంటారు. మెరిసే పెద్ద కళ్ళూ, పొడుగ్గా కొనదేరి ఉండే నాసికా, నవమి చంద్రుడి వంటి నుదురూ—ఇద్దరూ అమాయకత్వానికి, నైర్మల్యానికి రూపకల్పనలా అవుపడతారు.

అందుకే వారంటే అతనికి ప్రేమ. వాత్సల్యం. అతను ఆమెను కౌగిట్లోకి తీసుకున్నాడు ....

ఆ సాయంత్రం ముగ్గురూ వాహ్యాళికి బయలుదేరి మామూలు ప్రకారం కృష్ణ ఒడ్డుకు వచ్చారు. ఇసుకల్లో కూర్చున్నాక "సంభాషణ ప్రారంభించండి బావగారూ" అన్నాడు సారధి నవ్వుతూ.

రామకృష్ణ మాట్లాడకుండా దిక్కులు చూడ సాగాడు. అక్కడక్కడా గ్రూపులుగా కూర్చుని ఉన్నారు [illegible] కబుర్లు చెప్పుకుంటూ. ఒడ్డున ఉన్న [illegible] వాళ్లనీ, సోడాల వాళ్లనీ కేకలు పెడుతున్నారు కొందరు.

హఠాత్తుగా రామకృష్ణ లేచి నిలబడ్డాడు. "సుందర శివరావుగారూ" అని కేకవేస్తూ పరుగెత్తాడు.

సారధి అతను పోయిన దిక్కు చూస్తూ "బలేవాడు ! .... ఇంతకీ ఆయనవునో కాదో" అన్నాడు.

"అంత తెలివితేనివాడు కాదు లెండి !" అన్నది మాలతి.

"మొదలు ! .... సరేగాని, ఈ సమస్యా పరిష్కారానికి ఏదన్నా ఉపాయం ఆలోచించు మాలతీ."

మాలతి నవ్వి తల వంచుకుంది. రెండు క్షణాలు పోయాక "విజయ సారధులు. మీకు చెప్పగలదాన్నా ?" అన్నది.

"చెబుదూ .... చదవక."

"నాకు తెలీదు. మీరే ఆలోచించండి" అన్నది మాలతి.

సారధి బావమరిది పోయిన వంక చూశాడు. రామకృష్ణ ఒక నడివయసాయననీ పదహారు, పదిహేడేళ్ల అమ్మాయినీ వెంటబెట్టుకు వస్తున్నాడు.

"ఎక్కడికన్నా పిక్నిక్ పోదామండీ" అన్నది మాలతి తల వంచుకునే.

"ఇది పిడకల వేట కాదు కామల్లు" అన్నాడు సారధి.

"పోనీలెండి ! .... చెప్పండి ఎక్కడి కెళ్దాం" అన్న దామె తలెత్తుతూ.

వాళ్లు ముగ్గురూ వచ్చి కూర్చున్నారు. రామకృష్ణ సారధికి ఆయన్ను పరిచయం చేశాడు.

"నమస్కారం" అన్నాడు సారధి. ఆయన ప్రతి నమ్మస్కారం చేశాడు.

"ఊరు చూద్దామని వచ్చారా ?"

"లేదు మాస్టారూ ! రేపు రాత్రికి గుంటూరులో ఉద్యోగ విజయాలు నాటకం ఉంది మాది. అమ్మాయి దుర్గగుడి చూడాలని అంటే ఎలాగూ వస్తున్నాం గదా అని తీసుకు వచ్చాను" అన్నాడాయన.

"చాలా చక్కని నాటకం అది" అన్నాడు సారధి.

"నిజమే ! కాని ఏం ప్రయోజనం మాస్టారూ? పార్సీ సంగీతాలతోటి నింపేస్తున్నారు" అన్నాడు సుందర శివరావుగారు విచారంగా.

"మీరే అలాగంటే ఎలా ? .... మార్పులు తెచ్చేందుకు ప్రయత్నించండి."

"రాఘవాచార్యులుగారు మళ్లీ జన్మెత్తాలి .... సరదాగా మీరు కూడా రండి. చూసి వద్దురు గాని."

"రావచ్చనుకోండి ! .... రేపు పిక్నిక్ ప్రోగ్రాం ఒకటి వేసుకున్నాం. ఈసారికి క్షమించండి" అన్నాడు సారధి.

మాలతి తెల్లబోయి అతని వంక చూసింది. అతని పెదవి చివర చిరునవ్వు లాస్యం చేస్తోంది.

"మీకు అభ్యంతరం లేకపోతే అమ్మాయిని మాతో పంపించండి. ఆమెకూ మంచి కాలక్షేపం" అన్నాడు సారధి.

"దానిష్టం" అన్నా డాయన.

"ఆహ్వానించు మాలతీ" అన్నాడు సారధి.

"రండి రాధగారూ ! సరదాగా వెళ్లొద్దాం" అన్నది మాలతి.

"ఎందుకండీ .... "నసిగిం దా అమ్మాయి.

"అదేమిటమ్మా ! నాన్నగారు వాళ్ల హడావుడిలో ఉంటారు. మేం పరాయివాళ్లం కాదు గదా ! ... రేపు సాయంత్రానికల్లా తిరిగొచ్చేస్తాము .... ఊ అను" అన్నాడు సారధి వాత్సల్యంగా.

"నాన్నగారి ఇష్టం" అన్నది రాధ.

"సో దటీజ్ సెటిల్డ్ ! .... ఊరంతా చూసేశారా ?" అన్నాడు సారధి.


Statement about ownership and other particulars about newspaper

ANDHRA SACHITRA VARA PATRIKA

1. Place of Publication . 6&7, Thambu Chetty St., Madras-1.
2. Periodicity of its publication: Every Wednesday
3. Printer's Name: Sri S. Radhakrishna
Nationality: Indian
Address: 6&7, Thambu Chetty Street, Madras-1
4. Publisher's Name: Sri S. Radhakrishna
Nationality: Indian
Address: (As above)
5. Editor's Name: Sri S. Sambhu Prasad
Nationality: Indian
Address: 49, Chamier's Road Adyar, Madras-28
6. Names and addresses of individuals who own the newspaper and partners or share-holders holding more than one per cent of the total capital

| NAME | ADDRESSES |
|---|---|
| 1. Mr. S. Sambhu Prasad | 29, Chamier's Road Adyar Madras-28 |
| 2. Mrs. S. Kamakshamma | Do |
| 3. Mr. S. Nageswara Rao | Do |
| 4. Mr. S. Radhakrishna | 6 & 7, Thambu Chetty Street Madras-1 |

I, S. Radhakrishna, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

(Sd) S. RADHAKRISHNA,
27-2-1961 Signature of Publisher



## తెల్ల వెంట్రుక లుండవు

రంగులను చూచి మోసపోవదు అది తాత్కాలికము. మా సుగానవ "విశ్వకళ్యాణ్ తైలం" అనేక వనమూలికలతో ఆయుర్వేదపద్ధతిలో తయారైనది 50 సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును. [illegible] మెదడుకు చల్లదనమువిచ్చును [illegible] [illegible] "[illegible]" కంటిచూపును వృద్ధిచేయును [illegible] ఒక సీసా రు 6. 3 సీసాలు రు 15. [illegible] ఒకసీసా రు 7. 3 సీసాలు రు 18 [illegible] ఒక సీసా 9 రు 3 సీసాలు రు 24. [illegible] కోరినవారికి [illegible]

INDRA AYURVED BHAVAN,
A P O Rajdhanwar (H Bagh)



స్త్రీల ఆరోగ్య
సౌభాగ్యములకు
లోధ్ర




కేసరి కుటీరం
ప్రైవేట్ లిమిటెడ్
రాయపేట, మద్రాసు-14

ఆంధ్రప్రదేశ్ కు ఏజంట్లు: సీతారామ జనరల్ స్టోర్సు ఏజన్సీస్, విజయవాడ సికిందరాబాదు



సుఖజీవిత సేవ

భారత "సిద్ధ వైద్య మహిమ" మన దేశ సిద్ధుల సాటిలేని కీర్తికి ఒక తార్కాణము.

"మెల్ మాయిల్ మందు"

ప్రపంచములో ప్రఖ్యాతి గాంచిన మేహ, కుష్ఠురోగనివారిణి భయంకరమైన మేహ వ్యాధివల్ల కష్టపడువారలను పునర్జన్మమిచ్చు అద్భుత సంజీవి మేహ నివారణ నూనె, లేహ్యము.

డా॥ కె. టి. కృష్ణమూర్తి ఆచ్చారి & సన్సు

5/22, మేల్ మాయిల్. (P. O.) (N. A. Dt.) S. India.

సిద్ధమకరధ్వజము.

నీరోగములకు పటుత్వము,
కాంతపుష్టి, బలము కలుగ జేయును.

వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము

ఆలమూరు పోస్టు, చింతలూరు. ★ తూర్పుగోదావరి జిల్లా.

ఏజెన్సీ:-2, రతన్ బజారు, మద్రాసు-౧



పూవు మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, మీ సరియైన చర్యనుగురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టు కార్డుపైన మీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేది, వేళ వివరములున్నూ, మీ సరియైన చిరునామా యున్ను వెంటనే వ్రాసి పంపండి.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గణించి, మీరు కార్డు వ్రాసిన తేదీలగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో మీకు జయముకలుగునో, మీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు. 1-4-0 లకు మాత్రమే వి. పి. గా పంపగలము. (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేవయినా వున్న యెడల శాంతిచేయు విధానంకూడా తెలుపగలము. వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా నుండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించి చూడుడు. మా అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి.

Pt DevDutt Shastri, Raj Jyotishi (WP-18) Jullundur City.


# పిక్నిక్

"ఆ" అంటూ గడియారం చూసుకున్నాడాయన. "బస్సుకు వేళవుతోంది. బయలుదేరడం మంచిదేమో" అన్నాడు.

"అందరం వెళదాం పదండి" అంటూ లేచాడు సారథి. ఒడ్డెక్కిన తరువాత "అమ్మాయిని తీసుకుని ఇంటికి వెళ్ళండి. బాబాయి గారిని బస్సెక్కించి వస్తాను" అన్నాడు సారధి బామమరిదినీ, భార్యనూ ఉద్దేశించి.

"అలాగే" అన్నాడు రామకృష్ణ.

వాళ్ళ ముగ్గురూ జట్కా ఎక్కి వెళ్ళిపోయారు. సారధి సుందరశివరావుగారితో కలిసి బస్సుస్టాండుకు వచ్చాడు. గుంటూరు బస్సు బయల్దేరేందుకు ఇంకా వ్యవధి ఉంది.

"ఒక్కమాట బాబాయిగారూ" అన్నాడు సారధి.

"అడగండి" అన్నాడు సుందరశివరావుగారు.

"మీ గోత్రం ఏమిటి ?"

విస్మయంతో 'కౌండిన్యస" అన్నా డాయన.

"అమ్మాయిని రామకృష్ణ కివ్వడానికి ఏమయినా అభ్యంతరమా ?"

ఆయన తటపటాయించాడు.

"ఇంత సూటిగా అడిగేసినందుక మరోలా భావించకండి. అతనికి మీ అమ్మాయిని చేసుకోవాలని ఉంది. అతనూ యోగ్యుడు. మంచివాడు ... ఇందులో తల్లిదండ్రుల ప్రమేయం గూడా ఉంటుం దనుకోండి శాస్త్రిగారు భోళాశంకరుడు. చెప్పే విధంగా చెబుతే వినకపోడు. మీ అభిప్రాయం కూడా తెలియజేస్తే సంతోషిస్తాను."

ఆయన కనుకొలకుల్లో నీటి చుక్క నిలిచింది. ప్రపంచంలో అంతా మంచీ, ఆనందమూ తప్ప మరేమీ లేదన్న భావం కలిగిం దాయనకు. సారధిని గురించి రామకృష్ణ ద్వారా ఆయన విని ఉన్నాడు. అతని 'శక్తి' అంతదే కూడా !

"నా కభ్యంతరం ఏముంది బాబూ ? రాధ అదృష్టవంతురాలు. మీ వంటి మంచివాళ్ల మధ్య పడుతోంది" అన్నా డాయన సంబరంగా.

"నాతో అంటే అన్నారు గాని మా మావగారితోటీ రామకృష్ణతోటీ అనకం డా మాట. తామెంత గొప్పవాళ్ళమో నని బుజాలు పొంగించుకుంటారు" అన్నాడు సారధి నవ్వుతూ.

'బలేవారు" అన్నా డాయన నవ్వుతూ.

బస్సు వచ్చింది. క్యూలో నిల్చుని టికెట్ తెచ్చి బస్సెక్కించా డాయన్ను సారధి. "ఎల్లుండి కల్లా వచ్చెయ్యండి తాంబూలాలు పుచ్చుకుని మరీ వెళుదురు గాని" అన్నాడు వీడ్కోలుగా.

"అలాగే" అన్నా డాయన నవ్వుతూ.

బస్సు కదిలింది. పిక్నిక్ ఏర్పాట్లనుగురించి ఆలోచించుకుంటూ, ఇంటి దగ్గర రాధను ఎలా మాలతి వాళ్ళు పరిచయం చేశారో అనుకుంటూ ఇంటికి జేరుకున్నాడు సారధి.

* * *

ఇంటికి జేరగానే మాలతి వచ్చి పరిణామాలు చెప్పింది. ఆ అమ్మాయి సారధి వేలు విడిచిన పినతల్లి కూతురుగా పరిచయం అయిందట. రాధ

ఆశ్చర్యపోయిందిట. కాని ఎందుకో ఊరుకుందట. అన్నపూర్ణమ్మగారు ఆమెను సాదరంగానే చూస్తోందట (!) శాస్త్రిగారు "చుట్టరికం దూరమయినా .... సారధి పోలిక లున్నాయి" అన్నాడుట.

"కాపిటల్ ! .... ఇహ రేపటి ప్రోగ్రాం తయారు చెయ్యాలి. మామయ్యగార్ని పిలు" అన్నాడు సారధి.

"ఇంత అర్ధాంతరంగా చెబుతే ఆయన ఏమను కుంటాడో ?" అన్నది అనుమానంగా మాలతి.

"ఏమీ అనుకోడు గాని .... పిలు."

మాలతి తండ్రిని పిల్చుకొచ్చింది. సారధి పిక్‌నిక్ సంగతి చెప్పాడు. "మళ్లీ నేను వైజాగ్ వెళ్లిపోవాలి మామయ్యగారూ ! రేపు తాడేపల్లి తోటకు వెళ్లి వద్దాం" అన్నాడు చివరికి.

"ఒక్క రోజులో చెబితే ఎలాగోయ్ ! కారూ అదీ చూసుకోవద్దూ" అన్నా డాయన.

"సాంబశివరావుగారికి ఫోనుచేసి చెప్పాను. రేప్పొద్దున్న ఏడున్నర కల్లా పంపిస్తా మన్నారు" అన్నాడు సారధి.

"ఇహ నేను చేప్పేదేముంది ?"

"మనందరికీ సరిపోయే వంట సామాన్లు జాగ్రత్త చేయించండి. రెండు సిరిచాపలూ, వో పేకదస్తా తెప్పించండి. టిఫిన్ ఇంటిదగ్గర చేసి బయలుదేరతాం గనక సాయంత్రానికి కావల సిన కాఫీపొడుం మాత్రం తీసుకోండి. కూరలూ అవీ ఆచార్లుగారు సర్దుబాటు చేస్తారుగా ?" అన్నాడు గుక్క తిప్పుకోకుండా సారధి.

"ఆ" అన్నాడు శాస్త్రిగారు.

"అయితే చాపలకీ, పేకకీ రామకృష్ణను పంపించండి" అన్నాడు సారధి. "అలాగే" అని ఆయన బయటకు వెళ్లాడు.

"మేం గనక అలా అని వుంటే చావగొట్టో, తిట్టి పోసో వుండేవా డాయన" అన్నది మాలతి.

"అల్లుడ్నోయ్ నేను" అన్నాడు సారధి ఆమె బుగ్గ మీద చిటికె వేస్తూ.

మర్నాడు అనుకున్న ప్రకారం కారులో అంతా తాడేపల్లి జేరుకున్నారు. తోటను కౌలుకు తీసుకున్న ఆచార్లు శాస్త్రిగారి ఈ అకస్మాత్ రాకకు ఆశ్చర్యపోయి ఆదరా బాదరా పరుగెత్తుకొచ్చాడు. విషయం తెలుసుకున్నాక తోటలో కాపలా ఉండేందుకు వో మూలగా వేయించిన పెంకుటింటి తాళాలు తీసి కారులో సామాన్లన్నీ అందులోకి జేర్పించి, కూరలూ, పాలూ తెస్తానని వెళ్లి పోయాడు ఈ కార్యక్రమం జరుగుతూండగా విజయసారధి రాధతో కలిసి తోట అంతా కలయ దిరిగాడు ఏవో కబుర్లు చెబుతూ. వాళ్లు తిరిగి వచ్చేసరికి ఆ అమ్మాయి ముఖంలో సిగ్గూ, ఆనందమూ వెలుగుతూండటం గమనించాడు శాస్త్రిగారు.

మామిడిచెట్ల నీడన చాపలు పరిపించి పేక తీశాడు సారధి. అన్నపూర్ణమ్మగారు స్నానం కానిచ్చి వచ్చి కూర్చుంది

ఆచార్లుగారు ఓ బుట్టలో వంకాయలు, బంగాళా దుంపలూ, వో కట్ట తమలపాకులు, గోంగూర తీసు కొచ్చాడు రాధ, సారధి చెప్పడంతో ఆ బుట్ట తీసుకు వెళ్లి ఇంట్లో పెట్టి వచ్చింది. ఆచార్లుగారు పాలు మధ్యాహ్నానికి తెచ్చిస్తానని చెప్పి వెళ్లిపోయాడు.

"కాసేపు పేకాడదాం" అన్నాడు సారధి.

"మీరు ఆడండి. నేను వెళ్లి వంట పని చేస్తాను" అన్నది అన్నపూర్ణమ్మగారు.

"తొందరేం ? కాసేపు ఆడండి" అన్నాడు సారధి.

"ఆవిడ వంట వో పట్టాన తెమిలేది కాదులే! వెళ్లనివ్వు" అన్నాడు శాస్త్రిగారు.

"అయితే రాధను కూడా తీసుకెళ్లండి. మీకు సాయం చేస్తుంది" అన్నాడు సారధి.

"అబ్బే ! అంత స్నో కాదులే" అన్నాడు శాస్త్రిగారు నవ్వుతూ.

"అదికాదు మామయ్యగారూ ! రాధకి వంట పని బాగా చేతనవును. అత్తయ్యగారికి సాయంగా ఉంటుందని చెబుతున్నాను" అన్నాడు. అన్నపూర్ణమ్మగారు ఆ అమ్మాయిని తీసుకుని వెళ్లిపోయింది.

"అదేమిటోయ్ ! అతిథిగా వస్తే పన్ను చేయించా రనుకోదూ" అన్నాడు శాస్త్రిగారు మందలింపుగా.

"పరాయి ఇల్లు కాదుగా ! ఫరవాలేదులెండి" అన్నాడు సారధి క్రీగంట బావమరిది వంక చూస్తూ. అతను తలవంచుకుని కూర్చుని ఉన్నాడు.

"పేక వెయ్యండి" అన్నాడు సారధి.

మాలతి, సారధి ఒక జట్టుగా, రామకృష్ణ, శాస్త్రిగారు రెండో జట్టుగా 'అడ్డాట' ప్రారంభ మయింది.

శాస్త్రిగారు ఆట చెప్పాడు. సారధి అడ్డు చెప్పాడు.

జాగ్రత్తగా తూచి, చూచి ఆడినా శాస్త్రిగారు వరుసగా నాలుగు ఆటలు వోడిపోయాడు. ఆయన మనస్తత్వం ఎరిగున్న విజయసారధి ఇలాగే ఆట సాగితే ఆయనలో అసహనం పెరిగి కోపం పుట్టుకు రావచ్చుననీ, అందు మూలాన పిక్నిక్ భంగం కావచ్చుననీ గ్రహించుకున్నాడు. పేకాటలో వోడిపోయినంత మాత్రాన కోపం తెచ్చుకునే టంత తెలివి తక్కువవాడా శాస్త్రిగారు అని ప్రశ్నిస్తే చెప్పేదేమీ ఉండదు. చిన్న వాళ్ల ముందు చిన్నతనం అంటే పెద్దవాళ్లకెలా ఉంటుందో పెద్దల్నడిగితే తెలియవచ్చు.

అందుకని విజయసారధి ఆటలో వోడిపోవడం సాగించాడు. దాదాపు అరగంట అయిం తరువాత శాస్త్రిగారి వోకులన్నీ పోయి సారధి 'డెఫిసిట్' లో పడ్డాడు.

శాస్త్రిగారి ముఖం తేటపడింది.

"ఎంత తెలివిగా ఆడినా కుర్రాళ్లు కుర్రాళ్లే నోయ్ సారధీ" అన్నా డాయన.

"నిజమే" అన్నాడు సారధి.

తిరిగి ముక్కలు పంచి ఆట చెప్పాక "మీ బాబాయిగారు ఏం చేస్తూంటాడోయ్ సారధి ?" అన్నాడు శాస్త్రిగారు.

"వ్యాపారం" అన్నాడు సారధి.

మళ్లీ ఏదో అడగబోతూ శాస్త్రిగారు పెంకుటింటివైపు చూశాడు. చీరె, జాకెట్టు మార్చుకుని తల దువ్వుకు, బొట్టు పెట్టుకుని స్నిగ్ధ


శ్రీబాలాంజనేయప్రశ్న

మీరు కోరిన 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలము. 2 రూ॥ M. O. చేయండి. నెలలువారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము 2 రూ॥ పూర్తి పేరు, జాబు వ్రాసిన టైము తెలిపిన చాలును. హనుమాన్ జ్యోతిషాలయము, 10వలైను, అరండల్ పేట, గుంటూరు-2.




కొత్త ముఖములు

ఒక భారతీయ చలన చిత్రమునకు కావలెను. యువతీయువకులకు చక్కని అవకాశము ఎన్నుకోబడిన తరువాత రెండుసంవత్సరముల కంట్రాక్టు. ఇంటర్వ్యూలు ఇండియాలో 32 కేంద్రములలో జరుగ బడును. ప్రాస్పెక్టస్ ఉచితము.

*SCREEN ART PRODUCTIONS*
Film Producers (A-6) Amritsar




ఆంధ్రప్రదేశ్ పంచాయితీసమితుల
జిల్లాపరిషత్తుల చట్టం
తెలుగుప్రతి వెల రూ 2-75 న. పై.
యింగ్లీషుప్రతి వెల రు 3-50 న. పై.
పోస్టేజి అదనం
శ్రీ ఘ. సర్మ, కృష్ణమూర్తిరావు,
అడ్వకేటు, రామారావుపేట, కాకినాడ.

సౌందర్యానికి ప్రతినిధిలా రాధ వస్తోంది.

సారధి కూడా ఆమెను చూసి "ఏమ్మా రాధా ?" అన్నాడు.

"వంట అయిపోయింది. వడ్డించమంటారేమో కనుక్కోమన్నారు అత్తయ్యగారు" అన్నది రాధ.

తండ్రి వెంట ఉన్నందువల్ల ఆమెతో మాట్లాడలేక, గట్టిగా ఆమె వంక చూడలేక

# పిక్నిక్

నానాబాధ పడుతున్నాడు రామకృష్ణ. ఆ సంగతి గ్రహించిన సారధి రెండూ కలిసి వచ్చేలా "మరీ అంత తొందర కూడదోయ్" అన్నాడు.

రామకృష్ణ ఉలిక్కిపడి బావగారి వంక చూశాడు.

సారధి పెదిమల చివర సన్నని నవ్వు లాస్యం చేస్తోంది.

"కాసేపు ఆగుతాం లేమ్మా ! ఆవిడ గారికి పూజా అదీ ఉంటుందిగా కానిచ్చుకోమన్న,,




HBS.19-X52 TL

లండన్‌లోని ఇరాస్మిక్ తరపున హిందుస్తాన్ లీవర్ లిమిటెడ్‌చేత భారత దేశంలో తయారు చేయబడినది.

అన్నాడు శాస్త్రిగారు.

"అలాగే" అన్నది రాధ కదిలి వెళ్లిపోతూ.

"వాళ్లది కాకినాడ అని చెప్పింది మాలతి. ఒక్కర్తే ఈ వూరు వచ్చిందేమోయ్ సారథీ" అన్నాడు శాస్త్రిగారు. ఆ తరువాత.

"మా బాబాయితో కలిసి వచ్చింది మామయ్యగారూ. ఆయన గుంటూరు వెళ్లారు. రేపు సాయంత్రానికి వచ్చేస్తారు" అన్నాడు సారథి.

"మనింటికి రమ్మని చెప్పావా ?"

"ఆ."

శాస్త్రిగారి దృష్టి వంటఇంటివైపే లగ్నమయి పోయింది. రాధ బయటికి వచ్చి తారట్లాడి రెండు క్షణాల తర్వాత మామిడిచెట్ల వేపుగా బయలుదేరి వెళ్లిపోయింది.

ఆటలో పొరపాటు అల్లుడు వేలెత్తి చూపడంతో ఈ లోకంలోకి వచ్చాడు శాస్త్రిగారు.

"మామయ్యగారు ఏదో ఆలోచనలో పడ్డారు. ఆట ఆపేద్దామా ?" అన్నాడు సారథి.

శాస్త్రిగారు టైము చూసుకుని "పదకొండు కావస్తోంది. ఆట ఆపేద్దాం" అన్నాడు.

పేక పెట్టెలో పెట్టేశాడు సారథి.

ఆ తరువాత కొన్ని క్షణాలు నలుగురూ మవునంగా కూర్చున్నారు. ఉషారుగా తిరుగడానికి ఏర్పాటయిన పిక్నిక్ కా దిది అన్న సంగతి గ్రహించిన మాలతి, రామకృష్ణ ఏమీ మాట్లాడకుండా దిక్కులు చూడసాగారు. శాస్త్రిగారు మాటి మాటికీ 'ఆ అమ్మాయి' గురించి ఆలోచిస్తూ మవునం వహించాడు. సారథి వాళ్లని పరిశీలిస్తూ కూర్చున్నాడు.

వివాహం పవిత్రమయిన వ్యవస్థ అవునా కాదా అన్నది ఈమధ్య చర్చనీయాంశం అయింది. పెళ్లి అనేది వచ్చి బూటకమనీ బోనఫైడ్ వ్యభిచారం తప్ప మరేమీ కాదనీ ఈనాడు కొందరు వాదిస్తున్నారు. వివాహంలో జరిగే తంతు లన్నింటికీ అదే ప్రాతిపదికమీద సాక్ష్యం లిప్పించడం జరుగుతోంది. కాని ఈ దేశం, అదృష్టమో, దురదృష్టమో గాని, ఆ వాదనలను త్రోసిపుచ్చి వివాహానికి జీవితంలో అతిముఖ్యమయిన స్థానం ఇచ్చి గౌరవిస్తోంది. ఆ పరిస్థితి పోవాలని కంకణం కట్టుకున్నవాళ్ళు దాన్ని విసర్జించడం మేలు.

అలాగే పెళ్లీడు ఆడపిల్ల లున్న తల్లిదండ్రులే పెళ్లి విషయంలో ఎక్కువ తొందరపడతారనేది. పెళ్లీడు మొగపిల్ల లున్నవారికి కూడా .... సింగరాజు లింగరాజుల్ని వదిలెయ్యండి .... ఆ తొందర ఉంటుంది. అందులో వృద్ధాప్యం కూడా వస్తే కోడలు కోసం తహతహలాడటం సహజం. ఆ తహతహ అత్తగారి కెంత ఉంటుందో మామగారికీ అంత ఉంటుంది. అయితే ఆయన మొగమారాజు కనక బయటపడడు. అంతే.

శాస్త్రిగారికి రాధను చూస్తోంటే ఆమె తన కోడలవుతే బాగుండు ననిపిస్తోంది. ఆ అమ్మాయి అందచందాలు, వినయం, వందనం ఆయన్ను ఆకర్షించాయి. తండ్రి వ్యాపారస్థుడని సారథి చెబుతున్నాడు. కనుక గౌరవనీయమ్మైన కుటుంబమే అయిఉంటుంది. గోత్రమూ అవీ తెలిస్తే జాతకాలు సరిపోతే పెళ్లి చేయించేయొచ్చు. కాని ఈ విషయం కదపటం ఎలా ? తనే అడగటం బాగుండదు

ఆయన సారథి వంక చూశాడు. అతనూ తన వంకే చూస్తూండటం గమనించి "ఏమిటోయ్?" అన్నాడు.

"ఏవిటి ఆలోచిస్తున్నారు ?" అన్నాడు సారథి.

"ఏదో" అన్నాడు శాస్త్రిగారు ఆవలించి నవ్వుతూ.

వంటింటి దగ్గర్నుంచి అన్నపూర్ణమ్మగారు కేక వేసింది. "నా పూజ అయిపోయింది. వడ్డించమంటే వడ్డిస్తాను" అని.

"భోంచేద్దాం" అన్నాడు సారథి.

నలుగురూ లేచారు. చాప తీసి లోపల పెట్టించి, చెట్లకింద విస్తరాకులు వేయించాడు సారథి. శాస్త్రిగారు చొక్కా విప్పి రావడానికి పెంకుటింట్లోకి వెళ్లారు.

"ఏం బావగారూ ! అంత మవునంగా ఉన్నారు?' అన్నాడు సారథి.

రామకృష్ణ మాట్లాడలేదు.

అతని పక్కగా కూర్చుంటూ "భయపడకండి బావగారూ అంతా సుఖాంతమే అవుతుంది!" అన్నాడు సారథి.

"ఏమో ! .... చెప్పినవన్నీ అబద్ధాలని తెలుస్తే ఆయన దూర్వాసుడై పోతాడు. అదే భయంగా ఉంది" అన్నాడు రామకృష్ణ.

"పిచ్చివాడా !" అన్నాడు అతని భుజంమీద చరుస్తూ సారథి.

శాస్త్రిగారు తిరిగి వచ్చాడు. "నాలుగు విస్తళ్లు వేశా రేమిటోయ్ ? రాధ రాదూ ?" అన్నాడు కూర్చుంటూ.

"వడ్డనలో అత్తయ్యగారికి సాయం చేస్తుంది!" అన్నాడు సారథి,

"నీ పద్ధతి నా కేం నచ్చలేదు సారథీ ! చుట్టమై చూడొస్తే దెయ్యమై పట్టుకున్నారని ...." అన్నాడు చిరుకోపంతో శాస్త్రిగారు.

"ఫరవాలేదు లెండి" అన్నాడు సారథి నవ్వుతూ.

రాధ వంటకాలన్నీ తెచ్చి వడ్డిస్తూంటే ఆమె వంక పరిశీలనగా చూడసాగాడు శాస్త్రిగారు. వడ్డనలో ఆ పొందికా, మర్యాదా చాలామందికి అలవడవు. మాలతికి అసలు వడ్డనే చాతకాదు.

"గోంగూరపులుసు చేశారే ?" అన్నాడు శాస్త్రిగారు ఔపోసన పట్టి నాలుగు మెతుకులు నోట్లో వేసుకున్నాక.

"మీ ఫేవరిట్ కదా అని" అన్నాడు సారథి.

భోజనాలు సాగుతున్నాయి. వడ్డనకి అన్నపూర్ణమ్మగారు అసలు రాలేదు. అంతా రాధే చేస్తూండటం చూసి మనసులోనే భార్యమీద విసుక్కున్నాడు శాస్త్రిగారు. ఎంత చేతనయినా ఆ అమ్మాయి చిన్నపిల్ల. పైగా అతిథి. బాధ్యత తప్పించుకోవటానికి ఎంత ఇదిగా ప్రయత్నిస్తారు ఈ ఆడవాళ్ళు ?

"ఏవిటమ్మా ?" అన్నాడు శాస్త్రిగారు రాధ ఏదో అన్నట్లయి ఆలోచనల్లోంచి బయటకు వస్తూ.

"పులుసు మరికాస్త వెయ్యమంటారా ?" అన్నది రాధ తిరిగి.

"ఏమిరా, రాముా! మీ తాతయ్యగారి తొడ అలా వాచిపోయిం దేమిరా?"

"అబ్బే...ఏమీ లేదురా... నిన్న కోవెలలో జరిగిన పాట కచ్చేరికి వెళ్లారు లే. అందుకని."

—ఎగ్గోని అవనిజ (గుత్తి)

"వడ్డించు."

ఆయన చాలన్నా వినకుండా మరి కాస్త వడ్డించి వెళ్లిపోయింది. రాధ. 'ఏమో అనుకొన్నాను. మొత్తానికి గడుసు పిల్లే' అనుకున్నాడు శాస్త్రిగారు.

"ఎలావుంది మామయ్యగారూ పులుసు ?" అన్నాడు సారథి.

"మీ అత్తగారి వంటకి వంక ఉంటుందిటోయ్ ? .... బ్రహ్మాండంగా ఉంది" అన్నాడు శాస్త్రిగారు పులుసులో వెల్లుల్లిపాయను తనివితీరా కొరుకుతూ.

"పులుసు అమ్మ చెయ్యలేదు నాన్నా" అన్నది మాలతి.

"మరి."

"రాధగారు చేశారు."

శాస్త్రిగారు భార్య బద్ధకాన్ని నిందించాలో రాధ పాకశక్తిని అభినందించాలో తేల్చుకోలేక "అలాగా ?" అన్నాడు.

అయితే మరు క్షణాన ఆయనకు రాధమీద ఎక్కడలేని ఆపేక్ష పుట్టుకువచ్చింది. 'ఆంధ్రమాత' ను అంత రుచికరంగా తయారు చేసినందు కయినా కావచ్చు. లేక ఆమె అంత చనువుగా కాబోయే (!) అత్తగారికి సాయం చేసినందు కయినా కావచ్చు. ఏమయినా భోజనప్రియు డయినవాడికి తన ఇష్టమైన ఆధరువును అమృతప్రాయంగా వండిపెడితే అతని ఆనందానికి, వంట చేసిన వారిమీద కలిగే ఆపేక్షకు అంతు ఉండదు.

ఆయన ఒక నిశ్చయానికి వచ్చాడు. ఆ అమ్మాయికి సారథి ఎలాగూ చుట్టమే గనక 'ఆ మాటలు అతని చేత మాట్లాడించేస్తే' 'అది' కాస్తా చేసెయ్యొచ్చు. రామకృష్ణ నేడో రేపో ఉద్యోగంలో జేరతాడు. ఏ నాగార్జునసాగర్ లోనో జేరి అక్కడి ఏ వర్కింగ్‌గర్ల్‌నో కట్టుకుంటానంటే పరువు పోతుంది.

రాధ శాస్త్రిగారికి నచ్చింది.

భోజనాలు అయిపోయినాయి. రాధ తెచ్చిచ్చిన కిళ్లీ వేసుకుంటూ అప్పటిదాకా ఆమెను గురించిన ఆలోచనలోనే ఉన్న శాస్త్రిగారు "ఇక నువ్వెళ్లి భోంచేయమ్మా ! .... మీ అత్తగారు తరవాత భోంచేస్తుంది. ముందు నీకు వడ్డించమను" అన్నాడు.

రాధ సిగ్గుతో అక్కడినుంచి పరుగెత్తింది.

( 62 వ పేజీ చూడండి)

# పిక్నిక్

(39వ పేజీ తరువాయి)

భుక్తాయాసం తీర్చుకున్నాక శాస్త్రిగారు లేచి, 'అలా తిరిగి వద్దాం రావోయ్ సారథి" అన్నాడు. సారథి, 'ఏం చేస్తావో' అన్నట్లు చూస్తున్న బావ మరిది వంకా, తల వంచుకుని చాపమీద గీతలు గీస్తున్న మాలతి వంక చూసి మామగారితో బయలుదేరాడు. తోట దక్షిణంవేపు నున్న 'జహంగీర్' మామిడి మొక్క కింద చదికిలబడి 'కూర్చోవోయ్' అన్నాడు శాస్త్రిగారు.

సారథి కూర్చున్నాడు.

"మీ రాధా వాళ్ల గోత్రం తెలుసా సారథీ ?" అన్నా డాయన గంభీరంగా.

"ఆ. కౌండిన్యస" అన్నాడు సారథి నవ్వుతూ. "ఆలమ్మాయికీ రామకృష్ణకీ పెళ్లిచేస్తే బాగుంటుం దనుకున్నానోయ్."

"బాగానే ఉంటుంది. ఇద్దరికీ ఈడూ జోడూ కూడా ! వాళ్ల నాన్నగారితో మాట్లాడమంటే మాట్లాడతాను" అన్నాడు సారథి.

"అందుకే నీతో చెబుతున్నాను. మొగపిల్ల వాడి తండ్రి వచ్చి అడుగుతున్నాడంటే కుళ్ళుంకలు చేసే లోకం యిది....కట్న కానుకల విషయంలో నా కేమీ పట్టింపు లేదు. వాడికి కూడా ఇష్టం అయితే ఆ శుభకార్యం కాస్తా జరిపించేస్తాను. ఆ తరువాత మీ నాన్నతోపాటు వైజాగ్ క్లబ్బులో చదరంగం ఆడుకుంటాను" అన్నా డాయన విప్పారిన హృదయంతో.

"రామకృష్ణకు ఇష్టమే లెండి. అయినా ...." అన్నాడు సారథి సందేహంగా.

"అయినా .... ? ఆ అమ్మాయికి ఇష్టం అవుతుందో కాదో అనా ?"

"అదేంలేదు లెండి. ఆ అమ్మాయికీ ఇష్టమే."

"మరి ఏమిటి నీ సందేహం ?"

నిజం చెప్పవలసిన సమయం వచ్చింది. ఇంత వరకూ తాను పడిన కష్టానికి ప్రతిఫలం ఇహ తేలిపోతుంది. జాగా ఎరిగి, తూచి తూచి మాట్లాడితే తప్ప కార్యం సఫలం కాదు.

"మీతో ఒక అబద్ధం చెప్పాను మామగారూ?"

శాస్త్రిగారు ఆశ్చర్యంతో "ఏమిటది ?" అన్నాడు.

"రాధ తండ్రి వ్యాపారం చెయ్యటం లేదు."

"మరి ?"

"కావ్ంగా ఆలోచిస్తానంటే చెబుతాను. ఆయన నాటకాల్లో వేషాలు వేస్తాడు. అదే ఆయన జీవనాధారం.'

శాస్త్రిగారి మొహం పాలిపోయింది. ఎంత మోసం ? తనవా డనుకున్న సారథి కూడా ఇంత మోసం చేశాడా ? ఇంకా నయం ఇప్పటికయినా చెప్పాడు.

"మీకు కోపం వస్తుందని నాకు తెలుసు మామగారూ ! నే చేసింది తప్పే కావచ్చు. కాని నిన్న సాయంత్రంనుంచి మీరు ఆ అమ్మాయిని చూస్తున్నారు. చివరికి అత్తయ్యగార్ని రాధకు కూడా అత్తగార్ని చెయ్యగలిగింది మీ హృదయం. ఆమె వడవడి మిమ్మల్ని ఆకర్షించలేదని చెప్పగలరా ?"

శాస్త్రిగారు మవునంగా వింటున్నారు.

"సుందరశివరావుగారు చాలా పెద్దమనిషి. నాటకాల్లో వేషాలు వెయ్యటమే ఆయన తప్పయితే ఆ తప్పును మన మందరం ఎప్పుడో ఒకసారి చేసివున్నాం. పైగా ...."

"అవి కిరాయి నాటకాలు కావు సారథీ ! వాటిల్లో పడ్డవారికి ప్రిన్సిపుల్స్ అనేవి పూర్తిగా హుళక్కి అయిపోతాయి" అన్నాడు దృఢంగా శాస్త్రిగారు.

"అని ఎందు కనుకోవాలి ? .... అయినా అవసరం కొద్దీ చేసిన పనే విలాసార్థం చేస్తే మంచిది అనుకునే మనస్తత్వం మార్చుకోవాలి మామగారూ ! అలా అనుకోడం మూలానే దేశం సగం నాశన మవుతోంది."

"లోకం అంటూ ఒకటి ఉంది సారథీ ! రిటైర్డు ఇంజనీరుగారి అబ్బాయికి, కాబోయే ఇంజనీరుకి నాటకాలరాయుడి కూతుర్ని చేశారంటే నలుగురూ ఏమనుకుంటారు ? ఎంత అప్రదిష్ట ?"

"మనసు అవునన్నది ప్రధానం కాని మరెవరో కాదన్నది కాదు మామగారూ ! మీరు అన్నీ తెలిసినవారు. కావ్ంగా ఆలోచించుకోండి ! ఆ అమ్మాయికి తల్లి లేదు. అయినా ఇల్లు సద్దుకుపోగల సత్తా సంపాదించుకుంది. అత్తగారి లోటు లేకుండా మా అమ్మ చూసేలా చూస్తాను. అదీ కాక అన్నింటికన్నా ముఖ్యమయినది రామకృష్ణకీ ఆ అమ్మాయి అంటే పిచ్చి అపేక్ష. నా మాట మీరు తీసెయ్యరనే ధైర్యంతో ఉన్నా డతను. ఇప్పుడు మీరు కాదన్నారని తెలిస్తే అతని కెలా ఉంటుందో ఆలోచించండి. రామకృష మనస్సు మీకు తెలియనిది కాదు."

"నన్ను ఆలోచించుకోనీ సారథీ !"

సారథి సంతృప్తిగా నిశ్వసించాడు. ఆయనలో మార్పు వస్తుందన్నమాట. తన ప్రయత్నం సఫలమవుతోంది.

అతను లేచాడు. ఆలోచనగా నడుచుకుంటూ పెంకుటింటి వైపు వచ్చాడు. ముందు వసారాలో రాధ, అన్నపూర్ణమ్మగారు పక్క పక్కనే పడుకుని నిద్రపోతున్నారు. ఆ నిద్రలో రాధ నవ్వుకుంటోంది. ఆమెను చూస్తుంటే తన చెల్లెలు శ్రీదేవి గుర్తుకొచ్చిం దతనికి. రామకృష్ణ, రాధ దంపతు లయితే ......

శశిరేఖా అభిమన్యుల్లా ఉంటారు.

అతను వెనక్కు తిరిగాడు. శాస్త్రిగారు నేల వంక చూస్తూ, సాలోచనగా నడుచుకుంటూ వస్తున్నాడు. సారథి దగ్గరకు రాగానే తలెత్తి అతని కళ్లల్లోకి చూశాడు.

"ఏం తేల్చుకున్నారు మామగారూ ?" అన్నాడు విజయసారథి.

అల్లుడి భుజంమీద చేయి వేసి దగ్గరకు తీసుకున్నాడు శాస్త్రిగారు. ఆ తరువాత నవ్వుతూ, ప్రేమగా "నీకు విజయసారథి అని పేరు పెట్టిన మీ నాన్నకి ఏం బహుమతి ఇవ్వాలా అని ఆలోచిస్తున్నాను" అన్నాడు.

"ఇంకా తేలలేదా ?" అన్నాడు సారథినవ్వుతూ.

"ఊహూఁ."

'నాన్న అడిగినట్లుగా మకాం వైజాగ్‌కి మార్చెయ్యండి."

శాస్త్రిగారి కళ్లు ఆనందంతో అశ్రుసిక్తాలయినాయి. ఆయనకు అల్లు డంటే తగని ప్రేమ. ఒకనాడు అనాలోచితంగా అతడిని ద్వేషించాడు తాను కాని అతని మంచితనం, ఆత్మీయత ఈనాడు అనుభవమయి ఆ ప్రేమ ఏర్పడింది.

"నీ ధైర్యానికి అభినందిస్తున్నాను సారథీ ! ఇంతనాటకంరామకృష్ణ జన్మలోఆడగరిగేవాడుకాదు."

"ఒక్కమాట చెప్పనా ?"

"ఊఁ."

"వాళ్ల భయాలక కారణం వాళ్లే. మీకు ఏ పని చేస్తే కోపం వస్తుందో వాళ్లకు తెలును. అయినా ఆవని చేస్తారు. అయితే వాళ్ల కది మంచి చేయొచ్చు. ఆ విషయం మీకు తెలిసేలా చేసినప్పుడు మీ రెందుకు కోప్పడతారు ? బలహీనతల్ని రెచ్చగొట్టే వాళ్ళుండబట్టే దుర్మార్గుడు లోక కంటకు డయ్యాడని నా ఉద్దేశం."

"నిజం" అన్నా డాయన విప్పారిన హృదయంతో.

* * *

ఆ సాయంత్రం ఏడు గంటలకు కారు తిరిగి విజయవాడ బయలుదేరింది. కొంత దూరం కారు నడిచాక మాలతి సారథితో 'ఈ కథకు నీతి ఏమిటో చెప్పనా ?" అన్నది.

"చెప్పు" అన్నాడు సారథి నవ్వు మొహంతో. మిగతా అంతా చెవులు రిక్కించుకు వింటున్నారు.

"ప్రేమించిన పడతిని చేసుకో దల్చుకున్నవారు విజయసారథిని సంప్రదించుడు" అని అన్నది మాలతి. రాధ సిగ్గులపెళ్లికూతు రయింది.

ఆనందంతో తుళ్ళిపడుతూ సాంబశివరావుగారి కారు విజయవాడ పొలిమేరలు ప్రవేశించింది. ★

## గళ్లనుడికట్టు-41

### ఆధారాల పోటీ ఫలితం

శ్రీ కె. శేషావతారం (భట్లముటూరు) పంపిన ఆధారాలు ఉత్తమమైనవిగా నిర్ణయించి, ఆయనకు బహుమతిగా రు 5 లు పంపుతున్నాం.

శ్రీ శేషావతారం పంపిన ఆధారాలు ఇవి:

14 అడ్డం : సంపుటంలో పేజీ లుంటాయా ? (మేము ఇచ్చినది- త్రిపుట తాళంవేసి పేజీ చింపండి) జవాబు - పుట. 32 నిలువు : విదియలో స్వర్గం తలక్రిందులైంది. (మేము ఇచ్చినది - మంచి పుస్తకాలు చదివితే స్వర్గం కనిపిస్తుంది) జవాబు - దివి.